మెట్టివేదాంతం

[కథ]

'మనఫూల్'

[శ్రీ చక్రపాణి తర్జుమా]

ప్రాణకాంతుడు పాపులరుగా నున్నాడని నానమ్మకం. గణేషుడు పాపులర్ వ్యక్తి. ప్రజలకు ఇష్టుడు కావటానికి ఏ గుణాలు అవసరమో అవన్నీ అతనిలో ఉన్నై. క్లుప్తంగా చెప్పాలంటే, అతను మిథ్యావాది, మిష్టభాషి, స్వార్థపరుడు. అనర్గళంగా అతను ఆబద్ధాలాడుతున్నా, అతని కమ్మనిమాటలకు మనం కరిగిపోతాము; పైగా మనస్వార్థంకోసమే అతన్ని వదలిపెట్టనేము. గణేషుని గనక ఎదిరిస్తే ప్రాణకాంతునికి పరాజయం తప్పదు.

ప్రజాప్రియుడు కాబట్టి గణేషుడు అజాతశత్రువని నేను చెప్పటం లేదు. ప్రజాప్రియుడు కాబట్టే అతనికి శత్రువులున్నారు. కాని వీరంతా పరోక్షంగా ఉండవలసిన వారే. ప్రత్యక్షంగా అతన్ని ఎదుర్కొనేటందుకు తెగినంతబలం వారి కింకా కలగలేదు. అందుకని వారు చాటుగా అతని దుర్గుణాలను చిలవలపలవలుచేసి ప్రచారం చేస్తున్నారు. అయినా వీరు ప్రాణకాంతునికి ప్రత్యక్షంగా సహాయం చేస్తారని నాకు నమ్మకం లేదు. అప్పుడప్పుడు నేను గణేషుని సంగతి తెలుసుకుని విచారపడుతూ ఉంటాను. పాపం, అతను పాపులర్ కావటం మూలానే కావచ్చు, అతనికి అంతరంగిక మిత్రులు తక్కువగా ఉన్నారు. అందరూ స్వార్థం సాధించుకోవటం కోసం అతని చుట్టూ చాకిరంగా మెలుగుతారు; విధేయత చూపుతారు; కాని బాహ్యలోలోపల నూతం అతనిమీద అసంతృప్తిపడి ఉన్నారు. అతనిలో లోసొలుసు చూపించి, పరిహరించుకోమని హెచ్చరించే హితైషులు అతనికి లేరనే చెప్పవచ్చు. కాని అందరూ అతన్ని మర్యాదచేస్తారు; వోట్లు ఇస్తారు; కాని ద్వేషించరు. కారితాలమీద అతను జయప్రియుడు; అంతరంగంలోమాత్రం అతనికి వోటులేదు.

ఒక్క గణేషునికే కాదు, ప్రపంచంలో ఉన్న పాపులర్ వ్యక్తుల కందరికి ఇదేకర్మ! నిగ్రహమైనవ్యక్తి ఎప్పుడూ పాపులర్ కాలేడు. నడతలోనూ, శిక్షణలోనూ, దీక్షలోనూ కర్తీలేనిది పాపులర్ కావటం కష్టం. మేలిమిబంగారం నిత్యావసరాల కెందుకూ పనికిరాదు; కర్తీ ఉన్న పవర్సుబంగారానికే బజారులో చెలామణీ ఉంది. కాని ఆభరణీయంలోమాత్రం మన కళ్లు మూసుకు ఊరుకోము. లెక్కప్రకారం పొరిపికి పట్టి, మేలిమిబంగారంతో దాన్ని సరిపోల్చి, అంతా దానికి తప్పకవలువ ఇస్తాము. ఒకవేళ నిగ్రహమైన వ్యక్తి ఎవరైనా పాపులర్ అయితే అతనిలో తప్పులు వెదికి, వాటిని ప్రజలకు చూపెట్టి, వారు అతన్ని తిట్టేటట్టుగా చేస్తాము. పాపులారిటీ ఆకాశంలో క్రమంగా మేఘాలు వ్యాపిస్తాయి; ఇక హఠాత్తుగా అవి ఏనాడు కుంభవృష్టి కురిసినా కురవవచ్చు.

కాబట్టి మనం ఎవరైనా చేసే చూస్తే నిగ్రహమైనవ్యక్తి పాపులర్ కాజాలనీ, పాపులర్ అయినతర్వాత అతనిదోషాలుకూడా పాపులర్ అవుతాయనీ తెలుస్తున్నది.

చంద్రుడు పాపులర్; అతని కళంకం కూడా పాపులర్.

సూర్యుడు పాపులర్; అతనిలో మచ్చలు కూడా క్రమంగా పాపులర్ అవుతున్నై.

కాబట్టి పాపులర్ కాదలచుకున్న ప్రతి వ్యక్తీ, తన ఏయేలోపాలను మూలధనంగా పెట్టుకుని పాపులర్ కాదలచుకున్నాడో అవి అతను పాపులర్ అయినతర్వాత ప్రతి ఇంటా విమర్శింపబడతాయని తెలుసుకోవాలి. వాటికి చలించకుండా నిర్వికారంగా ఉండటం కూడా అతను నేర్చుకోవాలి!

అది చేత కానప్పుడు అతను పాపులారిటీకి దూరంగా ఉండటమే మంచిది.

ప్రాణకాంతుడు ఈ ఓట్లయుద్ధంలో గణేషుడితో ఢీకొనగలడో లేదో విచారించి చూడటం ప్రస్తుతం చాలా అవసరమని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే నా ప్రియమిత్రుడైన ప్రాణకాంతుడిలో పాపులర్ కాదగిన గుణా లేవీ లేవు.

అతను విమర్శ సహించలేడు; తరచుగా నిజం చెప్పుతాడు. అతను మనసులో ఒకటి పెట్టుకుని పైకి ఒకటి మాట్లాడలేడు; ఈసంగతి అతనిముఖంచూస్తేనే తెలుస్తుంది. అతను శాస్త్రాలకూడా లెఖ్ఖచెయ్యకుండా తన వివేకం చూపిన మార్గానే నడుస్తూ వుంటాడు. ఇలాంటివ్యక్తి వోట్లు వచ్చినంత మాత్రంచేత పాపులర్ అవుతాడని అనుకోటం గంతెమ్మకోరిక. సూదిబెజ్జంలోనించి ఒంటె దూరిపోవటం ఒకవేళ సంభవమైతే కావచ్చు కాని, ప్రాణకాంతుడు మాత్రం పాపులర్ కావడం అసంభవం.

కాబట్టి అతన్ని అదోవను పోనివ్వను. నేనుగణేషుడికే ఓటిస్తాను. నా మిత్రుడు కాబట్టే ప్రాణకాంతుణ్ని ఈ ఆపద నించి తప్పించడం నా కర్తవ్యం. వచ్చే 19 వో తారీఖున పోలింగ్. మధ్యను మూడు రోజులుమాత్రం ఉన్నై. పోలింగ్ కూడా ఈ ఊళ్లో కాదు. ఆనాటికి బండిమాట్లాడుకోవాలి. నేను పోయి గణేషుడికే వోటిస్తాను; ఇంకా నామాట వింటే ఇతర్లచేత కూడా గణేషుడికే ఇప్పిస్తాను.

ప్రాణకాంతుడు ఎప్పటికీ నాయకుడు కాలేడు, సరిగదా మా సాయంత్రం కాలక్షేపం కాస్తా పోతుంది. అంచేత అతనికి వోటు అడ లివ్వను.

ఇలా నేను గట్టిగా ప్రతిజ్ఞ చేసి కూచున్నాను.

ప్రాణకాంతుడు వచ్చాడు.

రెండు మూడు కుశలప్రశ్నలు జరిగినాక నా మనస్సులోది కాస్తా ప్రాణకాంతుడి దగ్గర చెల్లజెట్టాను. నా ఆలోచన ఎంత సారవంతమైందో చూడమని అతనికి వివరించాను.

ప్రాణకాంతుడు తుదదాకా శాంతంగా విని—"డాక్టరుదగ్గరకు పో" అన్నాడు.

"ఎందుకూ?"

"ఎందుకా!— నేను నా వోటుకోసం దనులుపడటం లేదు.- కాని, నీ ఉపన్యాసంలో అనారోగ్య లక్షణాలు కనిపిస్తున్నాయి. బహుశా బుర్రే చెడిపోయి ఉండవచ్చు. వెంటనే డాక్టరుకు చూపించు."

"నీ సెంత వెటకారమున్నా చేయి, నేను మాత్రం నీకు ఓటివ్వను."

"ఇవ్వకపోతే నష్ట మేమీలేదు. ముందు నువ్వు చికిత్స చేయించుకో. ఎందుకంటే, మనం అన్నిపనులూ యుక్తియుక్తంగా చేస్తామని నువ్వు చెప్పినమాటట నీమానసిక ఆరోగ్యంమీద నాకు అనుమానం కలిగింది."

"అంటే, నీవు ఆనేది మనం అన్నిపనులూ యుక్తియుక్తంగా చేయమనేనా?" అన్నాను నేను.

"ఆఁ. మనం ప్రతిపనీ, ముందు మనకిష్ట మొచ్చినట్టు చేస్తాము. ఆ తర్వాత లోకులకోసమూ, మన వివేకాన్ని తృప్తిపరచటం కోసం ఒక యుక్తి కల్పించుకుంటాము— న్యాయాలయంలో జడ్జీ జూరీల దగ్గర ప్లీడరును పెట్టినట్టు."

"అర్థం, కాలేదు."

"ముందు వకన్నపంపి 'టీ, ఫుగాకూ తెప్పించు. చాలాసేపయింది పొగాకీల్చి."

నౌకర్ని కేకవేశాను. కానేపటికి, టీ, ఫుగాకూ వచ్చింది. టీ త్రాగి, ధూమపానం చేశాము. ఎవ్వరమూ మాట్లాడలేదు.

మన నిస్తబ్దతను భంగపరుస్తూ ప్రాణకాంతుడన్నాడు:—"కాంతెం ఆలోచించుకుంటే, జీవితంలో మనం ఏ పనులుచేసి అయితే ఆనందపడుతామో, వాటి అన్నిటికి ప్రేరణ ఎక్కడనించి వచ్చింది? యుక్తియుక్తంగా ఆలోచించిన మీదటనా, ఊరకనేనా? ఇదే, ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది, ఇదిగో, నీ భార్య లోలకుల్లు బస్తుకు ఇచ్చాడు."

లోలకుల్లపెట్టె టేబిలుమీద పెట్టాను.

కొన్నాళ్లక్రింద ప్రాణకాంతుని భార్య కర్ణగూడలు మా ఆవిడను ఆకర్షించినవి. ఆమె కోరిక తీర్చటంకోసం నేను నా ప్రియమిత్రుడైన ప్రాణకాంతుడి సహాయం యాచించవలసి వచ్చింది. ఎందుకంటే, నా భార్యను ఆకర్షించిన ఆదర్శం ప్రాణకాంతుని భార్య చెవులకు తప్ప లేదు. అందుకనే ఆ వస్తువు చేయించేభారం ప్రాణకాంతుని భుజస్కంధంమీద వేశాను.

ఈ మామూలువిషయం ఇప్పుడు అంతు లేని ప్రాముఖ్యం వహించి కూర్చున్నది ప్రాణకాంతుడు మొదలుపెట్టాడు:

"భార్యకు నగ చేయించే విషయంలో నీకు అనుకూలమైన కారణాలేమి ఉన్నాయో చూపగలవా? స్త్రీలు పురుషుడి మనస్సును హరించటంకోసమే నగలు ధరిస్తారు. నీ భార్య పరపురుషుని ఆకర్షించటంకోసం ఈనగ ధరించి ఉండదని నేను అనుకుంటాను. అప్పుడిక ఆమెలక్ష్యం నువ్వేనని అనుకోవాలికదా? నీమనస్సు హరించటంకోసం నీ భార్య ఇంకా కొత్త నగలు ధరించాలని నీవు అనుకుంటున్నావా? ఒకవేళ ఉండనే అనుకుందాము. కాని ఆ అలంకారాలు నీవే తీసుకువచ్చి ఇవ్వడం ఎంత హాస్యాస్పదంగా ఉంది! దీన్నే తిరుగుడు లేకుండా చెప్పాలంటే—నాజేబులో డబ్బు ఖర్చుపెట్టి నామనస్సు హరింపబడటంకోసం కావలసిన సామగ్రి తెచ్చి నీకిచ్చాను, నామనస్సు బాగ్లాగా తెరుచుకుకూర్చున్నాను. రా, ఇక నీవు వచ్చిదాన్ని దొంగలించు—అని అనటం కాదా?"

ప్రాణకాంతుడు గనక లేగానంటే ప్రాణాంతకంగా ఉంటుంది.

అతనిలా లేగినప్పుడు అతనితో తర్కించటంకంటే వోటు పారవెయ్యటమే సులభమైనపని.

"సరే, ఈసంగతి పోనివ్వు, నీతో తర్కించటం నాకిష్టంలేదు. నావోటు నీకే ఇస్తాను," అన్నాను.

"నీసద్బుద్ధికి నేను చాలా సంతసించాను. కాని ఎలక్షన్ అయిపోయింది. నువు క్రేమపడనక్కర్లేదు!" అన్నాడు ప్రాణకాంతుడు.

"అదేమిటి! పోలింగ్ 19 వ తేదీ అన్నారుగదూ? ఇవ్వాళ పదిహేనేగా!"

"నువు బేంగాలీ తారీఖులు చెప్పతున్నావు. పోలింగు ఇంగ్లీషు తారీఖులో జరిగిపోయింది."

ఒక్కమాటుగా ఆకాశంలోనించి క్రిందపడ్డాను.

"అల్లాలు అయినాయా?"

"ఆఁ. నేను ఓడిపోయాను, ఒక్క ఓటు వారలో."

"నాకోసం ఎవరికైనా పంపినా పోయేదిగా."

"నేను ఎవరికోసం మనుషుల్ని పంపలేదు ఎలక్షన్‌లో నేను ఓడిపోయినా, పందెంలో గెలిచాను. హరీన్‌తో పందెం వేసి నేను ఎలక్షన్‌కు నిలబడ్డాను. హరీన్ నువు గెలుస్తావని అన్నాడు; నేను నేను ఓడిపోతానన్నాను. నీకు గుర్తుందోలేదో, నాతరుపున హరీనే క్యాంవాసు చేశాడు. నేనేమీ చేయలేదు. అసలు, పోలింగు జరిగేటప్పుడు నేను ఊరచెరువులో గాలంవేసి కూచున్నాను. ఆపందెండబ్బులు పెట్టే నీ భార్యకు నేనిస్తుడు లోలకుల్లు చేయించుకు వచ్చాను. దీనికి నీవు డబ్బు ఇవ్వనక్కరలేదు. ముందు లోపలికిపోయి కనుక్కో, నీ భార్య కివివచ్చినవో లేవో!"

పెట్టె తెరిచి చూశాను. చాలాఆందంగా ఉన్నాయి! డబ్బుకూడా ఇవ్వనక్కరలేదు!

మళ్లీ ఆకాశంలోకి ఎగిరిపోయాను.

యితీ ఇల్లాంటి నేరాల్ని విచారించి అపరాధికి శిక్షవిధిస్తారు.

ఈశిక్షలు తేమాషాగా ఉంటవి. సామాన్యంగా పండెధర పంచాయితీ నిర్ణయించి అపరాధి వాడికి ఆముత్తం అపరాధిచేత ఇప్పిస్తారు. లేక పండెని దాన్నే, అపరాధి పంచాయితీ ఇష్టప్రకారం పందెని ఒక సుడిదగ్గర కట్టివేస్తాడు. పెద్దలందరకు త్రాసుడుపోసి తన తప్పుసిద్ధికోవాలె. అల్లా ఒప్పుకోకపోతే మాత్రం పోలీసులకు ఒప్పచెప్పుతారు.

అభ్యాసాలు

పిల్లల్లో, లంబాడీలకు మల్లేసే, త్రాగుడు అధికం. త్రాగినప్పుడు ఈ పందుల వ్యవహారంలోనే అమితంగా కొట్లాడుకుంటారు. ఒక్కక్క సమయంలో పెద్దకు చిమ్మటం, తలపగలటం జరుగుతుంది.

ప్రజలదగ్గరనుంచి పిల్లు మోసంచేసి డబ్బు కాజేస్తాను. పట్టణాల్లో నివసించే ఎరుకలవాళ్లు పొలాల్లోపడి దొంగతనంగా స్త్రీ, పేరుపెసర, పొగాకు కిసుతారు. ఆసామి వచ్చి ఎంతతిట్టినా నవ్వుతారు. సామాన్యంగా ఈదొంగతనాలు స్త్రీలు చేస్తారు. ఆసామి నమక ఒకడబ్బుకాజేసి, పిల్లు ఒక పెద్దకేకపెట్టి మూర్ఛనటిస్తారు. దీంతో ప్రక్కవండి వాళ్లజట్టు అంతా వస్తుంది. ఆసామి భయపడటం, వెంటనే పరో, పరకో ఇయ్యటం జరుగుతుంది.

ప్రజల్ని పిల్లు ప్రస్తుతం ఇంకోవిధంగా మోసం చేస్తున్నారు. ఇటీవల రంగూన్ నుంచి కొందరుజనం మనదేశానికి బంగారంతో వచ్చారని ప్రజల్లో కొంత పుకారు బయలుదేరింది. ఇది ఆధారంచేసుకొని కొందరు వడ్డెరలు, ఎరుకలు కలిసి ఏయిత్తికివానికో, రాగివానికో, బంగారుపూత పూసి, అసలుబంగారమని చెప్పి నమ్మించి అమ్మటం మొదలుపెట్టారు. ఇటీవల ఈ వ్యాపారం చాలా ఆధికమైంది. చాలామంది ప్రజలు మోసపోయినారు. ఈమధ్య కృష్ణాజిల్లాలో 40 మందిజట్టు బయలుదేరి ఈవ్యాపారం సాగించారు. వాళ్లల్లో పదమంది ఎరుకలవాళ్లు. మిగతావాళ్లు పైజామలుంచి వచ్చిన వడ్డెరలు. పోలీసువారు పిల్లని పట్టుకొని పెద్దలకు శిక్ష విధించారు.

ఎరుకలు

2 వ పేజీ తరువాయి

వచ్చినవాళ్లు వాడికపము తీసికోపోవటానికి ఎంతటి ప్రయత్నమైనా చేస్తారు. అల్లా కీలు గాళపోతే కనీసం వానితలకాయ అయినా, కోసి తీసికోవెళ్లుతారట!

కొందరు ఇళ్లల్లో దొంగతనం చేసేటప్పుడు నిద్రపోతున్న వాళ్ల మీద ఏదోపొడివల్లుతారనీ, దాని మూలంగా వాళ్లకి మెలుకువరాదనీ కొందరికి నమ్మకం. కీళ్ల నే "మచ్చు ఎరుకలవాళ్లు" అని అంటారు.

అడవి దొరలు

ఎరుకలవాళ్లు హత్య, భండిపోటు చెయ్యటానికి గూడా జవదీయరు. ఈవృత్తి అవలంబించేవాళ్లు "అడవి దొరల"ని పిలిచికొంటారు. అయితే బండిపోటు చెయ్యటం, దాళ్లుకొట్టటం ఇప్పుడు లేదనే చెప్పవచ్చు. కాని గ్రామాల్లో దొంగతనంగా పొలాల్లోని ధాన్యం మాత్రం సంగ్రహిస్తారు.

కీళ్లుచేసే నేరాల్లో పందుల్ని దొంగిలించటం ముఖ్యం. దొంగిలించిన పందుల్ని తింటారు, లేదా దాస్తారు. వాళ్లకులపంచాయితీ ఇల్లాంటి నేరాల్ని విచారించి అపరాధికి శిక్షవిధిస్తారు.

ఈశిక్షలు తేమాషాగా ఉంటవి. సామాన్యంగా పండెధర పంచాయితీ నిర్ణయించి అపరాధి వాడికి ఆముత్తం అపరాధిచేత ఇప్పిస్తారు. లేక పండెని దాన్నే, అపరాధి పంచాయితీ ఇష్టప్రకారం పందెని ఒక సుడిదగ్గర కట్టివేస్తాడు. పెద్దలందరకు త్రాసుడుపోసి తన తప్పుసిద్ధికోవాలె. అల్లా ఒప్పుకోకపోతే మాత్రం పోలీసులకు ఒప్పచెప్పుతారు.

అభ్యాసాలు

పిల్లల్లో, లంబాడీలకు మల్లేసే, త్రాగుడు అధికం. త్రాగినప్పుడు ఈ పందుల వ్యవహారంలోనే అమితంగా కొట్లాడుకుంటారు. ఒక్కక్క సమయంలో పెద్దకు చిమ్మటం, తలపగలటం జరుగుతుంది.

ప్రజలదగ్గరనుంచి పిల్లు మోసంచేసి డబ్బు కాజేస్తాను. పట్టణాల్లో నివసించే ఎరుకలవాళ్లు పొలాల్లోపడి దొంగతనంగా స్త్రీ, పేరుపెసర, పొగాకు కిసుతారు. ఆసామి వచ్చి ఎంతతిట్టినా నవ్వుతారు. సామాన్యంగా ఈదొంగతనాలు స్త్రీలు చేస్తారు. ఆసామి నమక ఒకడబ్బుకాజేసి, పిల్లు ఒక పెద్దకేకపెట్టి మూర్ఛనటిస్తారు. దీంతో ప్రక్కవండి వాళ్లజట్టు అంతా వస్తుంది. ఆసామి భయపడటం, వెంటనే పరో, పరకో ఇయ్యటం జరుగుతుంది.

ప్రజల్ని పిల్లు ప్రస్తుతం ఇంకోవిధంగా మోసం చేస్తున్నారు. ఇటీవల రంగూన్ నుంచి కొందరుజనం మనదేశానికి బంగారంతో వచ్చారని ప్రజల్లో కొంత పుకారు బయలుదేరింది. ఇది ఆధారంచేసుకొని కొందరు వడ్డెరలు, ఎరుకలు కలిసి ఏయిత్తికివానికో, రాగివానికో, బంగారుపూత పూసి, అసలుబంగారమని చెప్పి నమ్మించి అమ్మటం మొదలుపెట్టారు. ఇటీవల ఈ వ్యాపారం చాలా ఆధికమైంది. చాలామంది ప్రజలు మోసపోయినారు. ఈమధ్య కృష్ణాజిల్లాలో 40 మందిజట్టు బయలుదేరి ఈవ్యాపారం సాగించారు. వాళ్లల్లో పదమంది ఎరుకలవాళ్లు. మిగతావాళ్లు పైజామలుంచి వచ్చిన వడ్డెరలు. పోలీసువారు పిల్లని పట్టుకొని పెద్దలకు శిక్ష విధించారు.

సస్యాభివృద్ధికి సైనికుల కృషి

దక్షిణాదిన భాద్‌సాగర్, బికాషిపూర్, ఫుదమండలంలో సైనికులు కాయగూరలను విరివిగ పండిస్తున్నారు. పత్రికా ప్రతినిధు లీమధ్యనే ఈకేంద్రములను చూచి వచ్చారు.

సైన్యం: సస్యం

(మా ప్రతినిధి)

దక్షిణ సైన్యం పాడి - పంటల్లో స్వయంసమృద్ధం కావటానికి ఏంచేస్తుందో చూసేందుకు గతవారం దక్షిణాపథంలో తోడి పత్రికా ప్రతినిధులతో 1200 మైళ్లు పర్యటనచేసి వచ్చాను. సామాన్య పౌరులతో పోటీరాకుండా మాకు కావలసింది మేము పండించుకోవటానికి పాటుపడుతున్నాం. అయితే ఇది స్వల్పారంభం మాత్రమేనని సైనికోద్యోగులు మాకు మొదటినుంచీ చివరదాకా చెబుతూనే వచ్చారు.

తొలిరోజు బెంగుళూర్ సమీపంలో బికాషిపూర్‌వద్ద శాస్త్రపద్ధతుల ప్రకారం కోళ్ల పెంపకాన్ని చూచాం. బాతులను, కుందేళ్లను, గూడా పెంచుకున్నారు. సాయంత్రం పశుశాలలో పశుపాలనా పద్ధతులు పరిశీలించాం. పాడి బాగా చేసుకోదగిన ప్రతిగారికి ఆ పద్ధతుల విషయమై ప్రచారం బాగాజరగడం లాభకరం.

రెండవనాడు బుర్కాసాగరంవెళ్లి శ్వేతవరాహాలను, వట్టిపోయిన 2000 పశువులను చూశాం. ఇక్కడ మంచి అభ్రకంగూడా తళతళ లాడుతోంది. భూగర్భశాస్త్రజ్ఞులు పరిశోధనలు సాగిస్తే చక్కని అభ్రకపు గనులు లభించవచ్చు. ఈ మార్గంలో మైసూరు రైతుల పేదజీవనాన్ని కండ్లారా చూడవచ్చు.

మూడవనాడు శెంగుపూరునుంచి శ్రీరంగపట్నం, మైసూరులమీదుగా ఫుదమండలం చేరాం. ఈ మార్గంలో మైసూరు గ్రామాల ఆధునికవసతులు, సాంద్రారణ్యాలు, ప్రకృతిదృశ్యాలు దర్శనీయమైనవి. అక్కడ తిరిగే ఏ పులైనా అడవిని మింగేస్తే బాగుండు నపించింది. రెండు రోజుల పుదమండలంలోని కూరగాయల మర్లూ, పచ్చనిచేలూ, చక్కని పనాలూ, పశువులు చూచాం. ఇంగ్లీషుకూరలు పండించేపద్ధతులూ, వేసినకూరలను ఒకచోట చెంచేసి రవాణాచేసే పద్ధతులు చూశాం. 5 వ నాడు ఆ నీలగిరులనుంచి జోరుగాకురుస్తున్న గాలులో బయలుదేరి, మేఘాలు దూసుకు పోతూంటే సన్నని సెలయేళ్లూ, మనోజ్ఞమైన జలపాతాలూ, నయనానందకరమైన కేదారాలూ, ప్రకృతిమాతల్ని నీ చూస్తూ మెట్టుపాలెంమీదుగా మరల మా బస్సుకు చేరుకున్నాం.

ఈ యాత్రలో సైనికాధికారులనే దేమ లే మా సస్యసంరంభంలనే గత సాలున 100 కి 50 వంతులు క్రియమైన కూరలు ధరలు పడిపోయినాయి. ముఖ్యంగా ఇంగ్లీషు కూరలే పండిస్తున్నామన్నారు. ఇంకా విశాఖపట్నం మున్నగుచోట్ల పండ్ల పరిశ్రమ యుద్ధానంతర కార్యక్రమంగా ప్రభుత్వంవారు సాగిస్తారన్నారు.

దక్షిణసైన్యం ఏంచేస్తోందీ వారిచ్చిన సంఖ్యలే వేరే వ్యాఖ్యలేకుండా బోధపరచగలవు. 1750 పందులూ, 8000 కోళ్లూ, 1500 బాతులూ నిల్వవున్నయి. నెలకు 3810 టన్నుల బంగాళాదుంపలూ, 3559 టన్నుల ఇంగ్లీషు కూరలూ, దేశీయమైన కూరలూ పండిస్తూన్నారు. 24 టన్నుల పాలు ఉత్పత్తి చేస్తున్నారు. సిలన్ మద్రాసులకు కొన్ని కూరలు పంపిస్తున్నారు.

దక్షిణ సైన్య ప్రధాన శిబిరంనుంచి "సదరన్ ఆర్మీ ఫార్మర్" అనే ఒక సచిత్ర పత్రికనగూడా ప్రచురించారు. అందులో ఏఏపంటను ఎల్లా పెంచాలిసిందీ, ఎంత ఏపుగా తీసుకురావచ్చునో, సాలుకు రెండుమూడు పంటలుగూడా ఎల్లా పండించవచ్చునో స్వానుభవంతోగూడా సాధికారంగా వ్రాశారు. చెన్నరాష్ట్ర వ్యవసాయశాఖ డైరక్టరు రా. బ. డా॥ బి. వి. రామారావు ఒక అమూల్యమైన వ్యాసం వ్రాశారు. మనరాష్ట్రంలో 5 లక్షల ఎకరాలలో కూరలు పండిస్తున్నారు. 360 లక్షల ఎకరాలలో ఆహారధాన్యాలు సాగు అవుతున్నయి. మన జనాభా 4 కోట్ల 98 లక్షలు. ఇదిగాక మిలిటరీ యూనిట్లు వున్నయి. ఇంతమందికీ యీ పంటలు ఏమి సరిపోతయి? కనుక సస్యాభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వమూ, సైన్యమూగూడా పూనుకున్నది. అదివరకు వ్యవసాయం మోహమెరగని రైతులు గూడా ఈ స్కీముల క్రింద పంటలు పండించటానికి ముందుకు వుత్సాహంతో వస్తున్నారంటే సంతోషమైనవిషయంగా దూ?

అయితే ఈమాత్రంతో సంతోషపడి లాభం లేదు. మనదేశంలో ప్రభుత్వం ఏపనికి సవ్యంగా పూనుకోదుగాని పూనుకుంటే సాధించలేకపోతుందా? వ్యవసాయాన్ని పైకి తీసుకురావటానికి ప్రభుత్వం గట్టిగా పూనుకోవాలి. ఆధునిక పద్ధతులు అవలంబించాలి. పంటలు రెడింతలు, మూడింతెల్లూ, పదింతలూ చెయ్యాలి. వ్యవసాయం గిట్టుబాటు అయ్యేట్టు చెయ్యాలి. యుద్ధం ధర్మమూ అని అయినా యీ ప్రభుత్వపు వుక్కుచట్టానికి కదిలిక కలగలం మేలే. ప్రభుత్వం సగం సగం ప్రయత్నాలు ఇకనుంచైనా కట్టిపెట్టి హృదయపూర్వకంగా, సర్వశక్తులూ కేంద్రీకరించి, వృషిచేస్తేనే గాని భారత కృషీవలుడు గంచేధనోపాయం కనిపించదు.

ట్రేడ్ మార్కులు

పేటెంటులు, డిజైనులు, ట్రేడ్ మార్కుల రిజిస్ట్రేషను మొదలైన వాటికి సరళమైన చార్జీలలో మీకు పనిచేసెదను - ప్రదింపు ఉచితము.

THE ACME TRADING Co.,
Patent & Trade Mark.
Attorneys, Chandni Chowk, Delhi.

జాతకఫలములు

జనవరేటి జననకాల పుదియలుగాని, ప్రస్తుత యింతుమించు వయస్సుతో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 ఫలములు ప్రాసి రు 2/4/- లకు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకముకు సంబంధించినవి)గాని ఒక సంవత్సర మాన ఫలములకుగాని రు 1/4/- అ అగును. (రాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురం & పోస్టు (వయా) రజుకు. (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

కార్బోలా

బాల సంరక్షణి



చిన్నలకు సంబంధించిన అనారోగ్యము, ఉబ్బసము, పులి దగ్గులు, నొప్పులు, వ్రణము, యీగలు, తేళ్ళ కంటి కోళ్లమలను నివారించుచున్నది. దంతోత్పత్తిని సుఖకరముగా చేయుచున్నది. చిన్నలకు బలాభ్యులుగాను, ధైర్యవంతులుగాను చేయుచున్నది.

లక్ష్మి బ్రదర్స్
ధరలు రూ. 1
ఉత్తమము ఉచితము

ఇవ్వాళ్లే—రి ఆర్డర్ పంపండి అర్థ ఔన్సు తీసుకు పెట్టెకు 250, మద్రాసు
ప్రదేశములు—కారా అండు కంపెనీ, మద్రాసు
చోక యూళ్ళలో అన్ని పాపులయిన దాయిలు.

స్టీమర్ మార్కు

తేయాకు కాఫీ

రుచియందును వాసనయందును శ్రేష్ఠమయినది.

అన్ని చోట్ల దొరకును.

INDIAN TEA & COFFEE CO.,
52, BUNDER STREET,
MADRAS. G. P.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.

టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.
లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందరు వీధి, మద్రాసు.

గనేక్వెల్

అన్ని సెగలను అద్భుతముగ భిద్దించును. అన్ని ముదుల పాపులలో దొరకును.
-ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.



లాభపడుటకును, ఆరోగ్యమునకును

ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్ట్
ప్రైమో టెంబండ్

131

టెలిగ్రాము: "జ్యోతి" తిరుచినాపల్లి. రిజిష్టరు నెం. 4780

జ్యోతి స్పెషల్ & సన్ బ్రైట్

నేత్రజ్యోతులు

మా ఫ్యాక్టరీ తయారీంపు.

ప్రపంచ ఆర్డరు గమనింపబడును

అన్ని చోట్ల షరాపు అంగడ్లలో దొరకును

తయారుచేయువారు: K. అళగియ మనవాళన్ శెట్టి & కో., జ్యాయంట్సు — తిరుచినాపల్లి.

కంట్రోలు ఉంటే

ఉత్పత్తిదారుకు సరసమైన ధరవచ్చును; చిల్లర అమ్మకం దారుకు న్యాయమైన లాభాలు వచ్చును, మీకు సరియైన ధరలకు వస్తువులు వచ్చును.

పాదరక్షల వెలలు

ఇప్పుడు కంట్రోల్ చేయబడి యున్నవి. గరిష్ఠ ధరలు రూ2 మండి రూ18 వరకున్నవి

దిగుమతి చేయబడినవి, కొలతలిచ్చి చేయించేవి తప్ప, ఇతర అన్నిరకాల జోళ్లు మొదలైన వాటిఖరీదులు 1944 ఫుట్ వేర్ కంట్రోల్ ఆర్డర్ కింద, 1944 జూన్ 23 నుండి, కంట్రోల్ చేయబడియున్నవి.

ముఖ్యమైన అన్నిరకాల జోళ్ళు (చెప్పుల) కు గరిష్ఠధరలు నిర్ణయింపబడినవి. "స్లిప్స్" "బాటా" ఫుట్ వేర్ ప్రతి ఒక్కరకానికీ కూడా స్పష్టంగా వెలలు నిర్ణయించారు. ఢిల్లీలోని సివిల్ సైన్సులో ప్రదర్శనల మేళాలపద్ద నుండిగాని ప్రభుత్వ ప్రదర్శనాలు అమ్మడానికి అధికార మీయబడిన ఏ ఏజెంటు నుండిగాని 1 అణాకు, తపాలాఖర్చు మీకు లేకుండే పూర్తివెలలుగల జాబితాలు మీకు లభింపగలవు. వ్యాపారస్థులు తమపాదులలో ఈధరలు ప్రాముఖ్యంగా కనపడేలాగున ఏర్పాటుచెయ్యాలి. పాదరక్షలను తయారుచేసే వారుకూడ, జోళ్లు మొదలైన వాటిపై వాటివాటి బ్రాండ్ (రకము) పేరును, సైజు (కొలతను), ధరీరును వ్రాసి ముద్రింపవలసియున్నది.

యదార్థ విషయాలు తెలుసుకోండి
మోసాన్ని తప్పించండి



హెచ్చు డబ్బు చెల్లింపవద్దు. ఎక్కువ చార్జీ చేసినట్టు కేసులను మీజిల్లా కేజిస్ట్రేటుకు రిపోర్టు చెయ్యండి. విదేశాలనుండి దిగుమతి చేయబడినవి గాని కొలతలిచ్చి ప్రత్యేకం చేయించినవిగాని ఇవి ఏ రకపు, ఏ జోళ్లూ రూ. 18 నించి కూడదని జ్ఞాపకం ఉంచుకోండి.

సూచనల్లోని ఇండస్ట్రీస్ & సివిల్ సప్లయిస్ వారిచే ప్రకటింపబడినది.

AAA 1212 TG